ఐటీకారిడార్‌లో ఆర్టీసీ సేవల విస్తరణ

● ప్రయాణికులను పెంచుకునే లక్ష్యంగా గ్రేటర్ ఆర్టీసీ ప్రయత్నాలు

హైదరాబాద్ సిటీ, మార్చి8 (ఆంధ్రజ్యోతి): ఐటీకారిడార్ కేంద్రంగా ఆర్టీసీ బస్సుల సేవలు మరింత విస్తరించే దిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. బాచుపల్లి నుంచి వేవ్‌రాక్‌కు బస్సులు నడుపుతున్న ఆర్టీసీ నాలుగు రోజుల క్రితం 4 గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను లింగంపల్లి నుంచి వయా నలగండ్ల, గోపన్‌పల్లి, విప్రో, ఖాజాగూడ క్రాస్‌రోడ్, దర్గా, గెలాక్సీ, నానల్ నగర్ ప్రాంతాల నుంచి మెహిదీపట్నం రూట్ 216 డబ్ల్యూ మియాపూర్ -2 డిపోకు ప్రారంభించింది. రెండు గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను రూట్ నెంబర్ 216 జిలో లింగంపల్లి నుంచి లక్ష్మీపూర్ వరకు వయా నల్లగండ్ల, గోపన్‌పల్లి, మైల్‌స్టోన్, విప్రో, ఘర్ రూట్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఐటీ కారిడార్‌తో పాటు చుట్టు పక్క ప్రాంతాలకు ప్రతిరోజు 5-6 లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏయే ప్రాంతాల నుంచి ప్రయాణికులు రాకపోకలు ఎక్కువగా సాగిస్తున్నారనే వివరాలను సేకరిస్తూ ఆయా మార్గాల్లో బస్సు రూట్లు పరిశీలిస్తున్నారు.

రద్దీ సమయాల్లో బస్ ట్రిప్పుల పెంపు

గ్రేటర్ వ్యాప్తంగా ఉదయం, సాయంత్రం వేళల్లో సిటీ బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ 90-95 శాతం వరకు నమోదవుతుంది. మధ్యాహ్నం 12-4 గంటల సమయంలో 60-70 శాతం వరకు మాత్రమే నమోదవుతుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉన్న రూట్లలో ట్రిప్పులు పెంచేదిశగా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. ఎలక్ట్రిక్ ఏసీ బస్సులతో పాటు నాన్ ఏసీ బస్సులను ఐటీ కారిడార్‌లోని అన్ని రూట్లలో నడుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మార్చి8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ కార్పొరేటర్, ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో కలిసి ఉంటూ వారి సమస్యలు తీర్చాలనీ నాయకులకు సందేశం ఇచ్చారు. బీఆర్‌ఎస్ హయాంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, శ్మశానవాటికలు నిధుల కొరత లేకుండా అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమై 14 నెలలు గడుస్తున్నా.. నియోజకవర్గానికి కేవలం రూ. 6కోట్లు కేటాయించారనీ వీటితో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదన్నారు.

న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట నిరసన



న్యాయం కావాలంటూ భర్త ఇంటి ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న జయవాణి

వనస్థలిపురం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కట్టుకున్న భర్తతో తనకు న్యాయం కావాలంటూ బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్‌లోని భర్త ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ బుద్వేల్‌కు చెందిన జయవాణి(45) వనస్థలిపురం వైదేహినగర్‌కు చెందిన మేకల దీపక్(47)తో 2003లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. ఆ సమయంలో జయవాణి తల్లిదండ్రులు దీపక్‌కు వరకట్నం కింద 1 మారుతి కారు, 5లక్షల కట్నం, 20 తులాల బంగారం, 2లక్షల ఇంటి సమాను, 50వేలు ఇంట్లోకి ఇచ్చారు. కాగా వీరికి కూతురు చరిత(19), కొడుకు చరణ్(18) ఇద్దరు పిల్లలు. ఈ క్రమంలో 2005 నుంచి దీపక్ మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న విషయం జయవాణికి తెలిసింది. దీంతో వీరిద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో దీపక్ తన భార్య జయవాణిని వేధింపులకు గురిచేస్తున్నాడు. పలుమార్లు పెద్దల సమక్షంలో కూర్చొని మాట్లాడినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో జయవాణి తన ఇద్దరు పిల్లలతో కలిసి తన పుట్టింటి వద్ద ఉంటుంది. దీంతో తనకు న్యాయం కావాలని జయవాణి కోర్టు మెట్లు ఎక్కడంతో సదరు కోర్టు దీపక్, జయవాణి దంపతులు తన ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగించాలని ఫిబ్రవరి 27న ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు తనతో కలిసి పిల్లలతో జీవనం సాగిస్తానని జయవాణి తన భర్త తరఫున ఉన్న న్యాయవాదికి తెలిపానని పేర్కొంది. విషయం తెలుసుకున్న దీపక్ తన ఇంటికి తాళం వేసుకుని తప్పించుకుని తిరుగుతూ తనని, తన పిల్లలను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విలపించింది. ఈ మేరకు కోర్టు ఇచ్చిన తీర్పు పత్రాలను వెంటపెట్టుకుని తనకు న్యాయం కావాలని శనివారం తన తల్లిదండ్రులతో కలిసి బాధితురాలు జయవాణి భర్త ఇంటి ముందు కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేస్తున్న సదరు మహిళను, వారి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించడంతో వారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. మహిళా దినోత్సవం రోజున తనకు న్యాయం కావాలని కట్టుకున్న భర్త ఇంటి ఎదుట భార్య నిరసనకు దిగడం బాధాకరమని పలువురు కాలనీ మహిళలు వాపోయారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్టు

మరొకరు కూడా ● వారి నుంచి 13 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

హైదర్‌నగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): గుట్టుగా డ్రగ్స్ తెచ్చి నగరంలో రహస్యంగా విక్రయిస్తున్న నైజీరియన్‌తో పాటు.. మరొకరిని హెచ్‌న్యూ, కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. నైజీరియాకు చెందిన ఆజాహ్ జాషువా ఒక్కిచుకు అలియాస్ అజా జాషువా బిజినెస్ వీసాపై 2019లో ముంబైకి చేరుకున్నాడు. మొదట దుస్తుల వ్యాపారం చేసేవాడు. ఈజీ మనీ కోసం డ్రగ్స్ విక్రయాలు ప్రారంభించాడు. ఇతనికి ముంబైలో యాక్టింగ్ స్కూల్‌లో చేరిన సమయంలో నగరానికి చెందిన గంగిరెడ్డిగారి రోహిత్ పరిచయమయ్యాడు. అతని నుంచి రోహిత్ డ్రగ్స్ కొనుగోలు చేసేవాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ విక్రయిస్తున్న క్రమంలో జాషువాను ముంబై వకోలా పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు తరలించారు. డిసెంబర్ 2023లో బయటకు వచ్చిన తిరిగి దందా ప్రారంభించాడు. మళ్లీ రోహిత్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఇవ్వాలని కోరగా ఈనెల 6న ముంబై నుంచి నగరానికి వచ్చిన జాషువా, విశాల్‌మార్ట్ వద్ద రోహిత్‌కు డ్రగ్స్ ఇస్తుండగా హెచ్‌న్యూ, కేపీహెచ్‌బీ పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 13 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఫోన్లు, రూ. 80 వేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

పోలీసుల స్పెషల్ డ్రైవ్.. అదుపులో 308 మంది

హైదరాబాద్ సిటీ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం రాత్రి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిర్మానుష్య ప్రాంతాలు, పబ్‌లు, ఫాంహౌసులు, హుక్కా సెంటర్‌ల వంటి 186 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి సేవిస్తున్న 8 మందిని, బహిరంగంగా మద్యం తాగుతున్న 300 మందిని, ఏడుగురు వ్యభిచారిణులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేశారు.

షాపుముందు సిగరెట్ తాగొద్దన్నందుకు గొడవ.. దాడి

అల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): చికెన్ షాపు నడుపుకుంటున్న వ్యక్తిపై సయ్యద్ షాహెద్ (22) అనే మరో వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన అల్లాపూర్ పీ.ఎస్. పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల, పోలీసులు వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 8 గంటల 15 నిమిషాల ప్రాంతంలో అనతిట రంగయ్య గౌడ్(39) అల్లాపూర్ డివిజన్, వివేకానంద నగర్‌లోని తన చికెన్ షాపు కౌంటర్‌లో ఉండగా షాహెద్ అనే వ్యక్తి తన షాపు ఎదుట తన బైకుపైనే కూర్చుని సిగరెట్ తాగుతూ, పెద్దగా ఫోన్లో మాట్లాడుతున్నాడని, తన కస్టమర్స్‌కు ఇబ్బంది కల్గుతోందని, అటు పక్కకు వెళ్లాల్సిందిగా కోరాడు. దాంతో ఆ వ్యక్తి అక్కడ్నుంచి వెళ్లిపోయాడు. అలా వెళ్లిన షాహెద్ అరగంట తర్వాత తన తమ్ముడు జాహెద్(19), మరో ఇద్దరు మిత్రులతో వచ్చి రంగయ్యను తల ఎడమ భాగంపై, వెనుకాల షాహెద్ తెచ్చుకున్న ఇనుప వస్తువుతో పలుమార్లు కొట్టగా అతడికి గాయమయింది. రంగయ్య బావమరది పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఈ విషయం పేర్కొన్నాడు. షాహెద్‌తో వచ్చిన మిగతావారు కూడా చేయిచేసుకున్నారు. నిందితుల్లో ఒకరిపై సనత్‌నగర్ పీ.ఎస్.లో ఓ మర్డర్ కేసు, మరొకరిపై అల్లాపూర్ పీ.ఎస్.లోనే హత్య కేసులు ఉన్నాయని సీఐ.వెంకటరెడ్డి తెలిపారు. ఫిర్యాదుదారు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అల్లాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో...



రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గార్డెన్‌లో కేక్ కట్ చేస్తూ..



మూసాపేటలో పారిశుధ్య కార్మికులకు చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ మహేందర్

సమాజంలో మహిళల పాత్ర కీలకం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కూకట్‌పల్లి జోన్ బృందం, మార్చి8 (ఆంధ్రజ్యోతి): కుటుంబం, సమాజంలో మహిళల పాత్ర కీలకమైందని వక్తలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సామాజిక సేవలోనూ ముందుండాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, హాజరైన మహిళలు

మహిళా కార్పొరేటర్‌లు, మహిళలను సత్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మార్చి8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలతో ప్రజలకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, మహిళలకు ఇచ్చిన హామీలను సైతం విస్మరించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దుయ్యబట్టారు. మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బతుకమ్మ చీరలు కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. గత ఎన్నికల ఇచ్చిన హామీలైన తులం బంగారం, రూ.2500 పింఛన్, మహిళలకు స్కూటీలు ఇలా ఎన్నో హామీలు ఇచ్చి నేడు చేతులెత్తేశారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. వచ్చే రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముందుగా నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. మహిళా కార్పొరేటర్‌లను పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్‌లు, బీఆర్‌ఎస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓల్డుబోయినపల్లిలో పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానిస్తున్న టీపీసీసీ కార్యదర్శి యాదగిరి, అమూల్య



కాంగ్రెస్ బాలానగర్ కార్యాలయంలో బండి రమేష్, నాయకులు, మహిళలు



వేడుకల్లో పాపారావు తదితరులు

అశ్విత సీనియర్ సొసైటీ ఆధ్వర్యంలో వేడుకలు

హైదరాబాద్ సిటీ, మార్చి8 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని ప్రముఖ సంఘ సేవకురాలు నాగచంద్రికా దేవి అన్నారు. కేపీహెచ్‌బీలోని అశ్విత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా దినోత్సవానికి సంబంధించి అనేక అంశాలపై చర్చించారు. నేటి మహిళల కర్తవ్యాలు, సామాజిక సంబంధాలపై పలు సూచనలు చేశారు. ఈ వేడుకల్లో అస్కా అధ్యక్షుడు ఎన్ పాపారావు, కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి శ్రీకృష్ణ, కోశాధికారి వీఎస్ఎన్ మూర్తి, సంయుక్త కార్యదర్శి ఆదిలక్ష్మీతోపాటు సభ్యులు పాల్గొన్నారు. ముందుగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి.

అన్నిరంగాల్లో దూసుకెళ్తున్నారు

రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి



వేడుకల్లో సుమతి, హెచ్ఏఎల్ అధికారులు

బాలానగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): నేటి మహిళలు అన్నిరంగాలలో దూసుకు పోతున్నారని తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి అన్నారు. బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఏఎల్ వెల్ఫేర్ ఫండ్ మేనేజ్‌మెంట్ కమిటీ, హిందుస్థాన్ ఏరోనాటికల్స్ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మల్లవరపు బాలలతతో కలిసి ఆమె ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే రోజుల్లో మహిళలు మరింత ఉన్నతస్థితికి చేరుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తొలుత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ జీఎంలు రామ్మోహన్‌రావు, ప్రఫుల్ మాజుందర్ చీఫ్ ప్రాజెక్ట్ మురళీకృష్ణ, చీఫ్ ఆఫ్ డిజైన్స్ శ్రీనగేష్, డీజీఎం హెచ్ ఆర్ సూర్యకుమార్ రౌత్, గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌బాబు, గౌరవ అధ్యక్షుడు విజయ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్లు గణేష్, కర్నానాగరాజు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



బాలానగర్ వినాయకనగర్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..



ఫతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద...



బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా ఎస్సైలు, సిబ్బందిని శాలువాతో సత్కరిస్తున్న సీఐ నర్సింహరాజు



కూకట్‌పల్లి డివిజన్‌లో మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోగా, కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు




బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డా. కిరణ్ ఆధ్వర్యంలో...


ట్రిపుల్ ఐటీలో ఆకట్టుకున్న ఆర్ అండ్ డి షోకేస్




గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో పరిశోధన ప్రాజెక్టుల ప్రదర్శన

రాయదుర్గం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పరిశోధన ఫలాలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జె. నారాయణన్ అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సస్టైనబుల్ ఫ్యూచర్స్ కోసం టెక్నాలజీ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న రెండు రోజుల ఆర్ అండ్ డి షోకేస్ పరిశోధన ప్రాజెక్టుల ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీలోని డీన్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ మార్షల్ హెబెర్ట్ ద్వారా ఏఐ సిస్టమ్స్ భవిష్యత్తు తరం వైపు సవాళ్లపై కీలక ప్రసంగంతో అధికారింగా షోకేస్‌ను ప్రారంభించారు. ఆ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ, షోకేస్‌కు వచ్చిన స్పందన ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ నుంచి కార్తీక్ వైద్యనాథన్ ఆధ్వర్యంలో నెట్ జీరో సాఫ్ట్‌వేర్, రీ థింకింగ్ టెక్స్ రోల్ ఇన్ క్లైమేట్ యాక్షన్ అనే అంశాపై ప్యానల్ చర్చా కార్యక్రమం నిర్వహించారు. గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ బాలని, గ్రీన్ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ రఘునాథన్, ప్రొఫెసర్ క్లౌడ్ సప్లైచైన్, సస్టైనబిలిటీ సీనియర్ ప్రోగ్రామర్ గ్రీన్ సాఫ్ట్‌వేర్ ప్రాముఖ్యతను, ఆవశ్యకతను గురించి చర్చించారు. పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే ఏకైక లక్ష్యంగా గ్రీన్ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుందని, పర్యావరణ బాధ్యత, స్థిరమైన పద్ధతిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దీనికి ప్రాధాన్యత పెరగాలని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నట్లుగా 175 బిలియన్లకు పైగా పారామీటర్లతో చాట్ జీపీటీ గణనీయమైన ప్రభావం చూపుతుందని పర్యావరణానికి హాని చేస్తుందన్నారు. ప్యానల్ చర్చలతో పాటు ఆర్అండ్ షోకేస్‌లో ప్రజలు పలు సందర్భాల్లో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఆర్అండ్ షోకేస్‌లోని పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అటానమస్ వీల్‌చైర్, వైకల్యం ఉన్న వ్యక్తులకు ఈ వీల్‌చైర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. షోకేస్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్‌లను చూసేందుకు ఇతర కళాశాలల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు రావడంతో సందడిగా మారింది. 28పరిశోధన కేంద్రాల నుంచి 300 పోస్టర్లు, డెమోలు, నమూనాలను ప్రదర్శించారు.







మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్, ఫిష్ విక్రయ స్టాల్, వస్త్ర కుట్టు శిక్షణ స్టాల్

ఆకట్టుకున్న 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్స్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శన

హైదరాబాద్ సిటీ/ మారేడ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు ప్రదర్శించారు.

ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టీసీకి చెందిన 20 ఇందిరా మహిళా శక్తి బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. సాయంత్రం 4 తర్వాత మహిళలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.



సభకు తరలివచ్చిన మహిళలు

64 లక్షల మందికి ఉపాధి

రాష్ట్రంలో సెర్ప్-మెప్మాతో మహిళా సంఘాల ద్వారా 64 లక్షల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు గ్రూపులుగా ఏర్పడి తయారు చేస్తున్న అన్ని రకాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎంపీ కృష్ణ, సెర్ప్ డైరెక్టర్

32 జిల్లాల్లో 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు

తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించింది. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 32 జిల్లాల్లో మహిళా సంఘాలకు 2 మెగావాట్ల చొప్పున 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

- వావిల్లా అనిలా, టీజీఎస్ రెడ్కో ఎండీ

శ్మశాన వాటిక పనులు త్వరగా పూర్తిచేయాలి



మాట్లాడుతున్న పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్

అల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని యూసుఫ్ నగర్‌లోని హిందూ శ్మశాన వాటిక పనులు తీవ్రంగా జాప్యానికి గురవుతున్నాయని, నాలుగేళ్లుగా పనులు జరుగుతున్నాయంటూ అక్కడ అంతిమక్రియలు జరుపుకోనీయడం లేదని బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పర్వత్ నగర్, రామారావు నగర్‌లలో శ్మశాన వాటికలున్నా అవి చిన్నవిగా ఉండటంతో యూసుఫ్ నగర్ శ్మశాన వాటిక నాలుగేళ్లుగా అందుబాటులోకి రాకపోవటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని పులిగొల్ల శ్రీనివాస్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ అల్లాపూర్ అధ్యక్షుడు సిదిర విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం : ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ విద్యార్థులు, హక్కులు, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఉస్మానియా విశ్వవిద్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు లోబడి దివ్యాంగుల ప్రతి అభ్యర్థనను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. ప్రభుత్వ నియమనిబంధలకు అనుగుణంగానే విశ్వవిద్యాలయం నిర్ణయాలు తీసుకుందని, ఎలాంటి దాపరికం, ప్రతిష్టంభన లేదని రిజిస్ట్రార్ కార్యాలయం వెల్లడించింది. న్యాయమైన, బాధ్యతాయుతమైన చర్చకు ఎప్పుడైనా అధికారులు సిద్ధమేనని స్పష్టం చేశారు. వ్యక్తిగతమైన అంశాలకన్నా ఓయూ సమగ్రతను కాపాడేలా, నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అధికారులతో సహకరించాలని విశ్వవిద్యాలయం విజ్ఞప్తి చేసింది



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్ గౌడ్

నీరా కేఫ్‌ను గౌడ కార్పొరేషన్‌కు అప్పగించాలి

● గౌడ సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి

ఖైరతాబాద్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ టూరిజం శాఖ ఎండీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆయన్ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని గౌడ సంఘాలు డిమాండ్ చేశాయి. నీరా కేఫ్‌లోని గౌడ ప్రతిమలు తొలగించి ఆస్తులను ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌడ సంఘాల ప్రతినిధులు శనివారం లేక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. గౌడల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే నీరా కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు దక్కకుండా టూరిజం శాఖ ఎండీ కుట్ర చేశారన్నారు. శంకర్‌రెడ్డికి ఇచ్చిన కాంట్రాక్టును గౌడ సంఘాల ఆందోళనలతో రద్దు చేసినప్పటికీ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నీరా కేఫ్‌లో ఇప్పటి వరకు జరిగిన లావాదేవీల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తిగా భావించే నీరా కేఫ్ ఆస్తులను ధ్వంసం చేసిన శంకర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే లక్షలాది మందితో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బండి సాయన్న గౌడ్, గౌడ బిజినెస్ నెట్‌వర్క్ నేత చీకటి ప్రభాకర్ గౌడ్, గౌడ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు చెక్కిళ్ల మధుసూదన్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కారిడార్‌లో ఆర్టీసీ సేవల విస్తరణ

● ప్రయాణికులను పెంచుకునే లక్ష్యంగా గ్రేటర్ ఆర్టీసీ

హైదరాబాద్ సిటీ, మార్చి8 (ఆంధ్రజ్యోతి) : ఐటీకారిడార్ కేంద్రంగా ఆర్టీసీ బస్సుల సేవలు మరింత విస్తరించే దిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. బాచుపల్లి నుంచి వేవ్‌రాక్‌కు బస్సులు నడుపుతున్న ఆర్టీసీ నాలుగురోజుల క్రితం 4 గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను లింగంపల్లి నుంచి వయా నలగండ్ల, గోపన్‌పల్లి, విప్రో, ఖాజాగూడ క్రాస్‌రోడ్, దర్గా, గెలాక్సీ, నానల్ నగర్ ప్రాంతాల నుంచి మెహిదీపట్నం రూట్ 216 డబ్ల్యూ మియాపూర్ -2 డిపోకు ప్రారంభించింది. రెండు గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను రూట్ నెంబర్ 216 జిలో లింగంపల్లి నుంచి లక్ష్మీఘర్ వరకు వయా నల్లగండ్ల, గోపన్‌పల్లి, మైల్‌స్టోన్, విప్రో, ఘర్ రూట్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఐటీ కారిడార్‌తో పాటు చుట్టు పక్క ప్రాంతాలకు ప్రతిరోజు 5-6 లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏయో ప్రాంతాల నుంచి ప్రయాణికులు రాకపోకలు ఎక్కువగా సాగిస్తున్నారనే వివరాలను సేకరిస్తూ ఆయా మార్గాల్లో బస్సు రూట్లు పరిశీలిస్తున్నారు.

రద్దీ సమయాల్లో బస్ ట్రిప్పుల పెంపు

గ్రేటర్ వ్యాప్తంగా ఉదయం, సాయంత్రం వేళల్లో సిటీ బస్సుల్లో ప్రయాణికుల ఆక్యుపెన్సీ 90-95 శాతం వరకు నమోదవుతుంది. మధ్యాహ్నం 12-4 గంటల సమయంలో 60-70 శాతం వరకు మాత్రమే నమోదవుతుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉన్న రూట్లలో ట్రిప్పులు పెంచేదిశగా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. ఎలక్ట్రిక్ ఏసీ బస్సులతో పాటు నాన్ ఏసీ బస్సులను ఐటీ కారిడార్‌లోని అన్ని రూట్లలో నడుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.



కన్సివా ఫెర్టిలిటి ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

కొండాపూర్‌లో ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి

గచ్చిబౌలి, మార్చి8(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కన్సివా ఫెర్టిలిటి సేవలు ఈ ప్రాంత వాసులకు అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం కొండాపూర్ మసీద్‌బండలో డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో కన్సివా ఫెర్టిలిటి ఆస్పత్రిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంతానం లేనివారికి ఈ ఆస్పత్రి శాస్త్రీయ పద్ధతిలో తగిన చికిత్సలు చేసి సంతానోత్పత్తికి దోహదపడుతుందన్నారు. ఇలాంటి ఆస్పత్రి ఈ ప్రాంతంలో లేదని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆస్పత్రి వ్యవస్థాపకురాలు డాక్టర్ స్ఫూర్తి మాట్లాడుతూ, తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకునేందుకు ముందుకొస్తే అధునాతన పునరుత్పత్తిని అందించడానికి తమ ఆస్పత్రి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, యశోద ఆస్పత్రి డైరెక్టర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కాయదమ్మకుంట చెరువును తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, మార్చి8(ఆంధ్రజ్యోతి): కాయదమ్మకుంట చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హఫీజ్‌పేట కాయదమ్మకుంట చెరువును గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాయదమ్మకుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యూజీడీపైపులైను చేపట్టడం జరిగిందని, ఈ పైపులైను సరిగా రాకపోవడంతో ఔట్‌లెట్‌లో నీరు సక్రమంగా పోవడం లేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఈ సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఔట్‌లెట్‌ను సరిచేసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలపై కూడా ఉందన్నారు. చెరువును అభివృద్ధి చేయడానికి ముందుకువచ్చిన నెక్స్‌సెస్ సెలక్ట్ మాల్స్‌ను, మల్లిగవాడ్ ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు బాలింగ్‌గౌతం గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ప్రకాశ్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, రాంబాబుగౌడ్, హరికృష్ణ, ఐటీ సంస్థల ప్రతినిధులు చైతన్య, రాము పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్,మార్చి8(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి వరంగా మారిందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. 44మంది లబ్ధిదారులకు రూ.19,15,500 చెక్కులను శనివారం ఆయన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన పేదలు, అభాగ్యులకు సీఎం నిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్‌గౌడ్, రఘునాథ్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



అంజిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసిన నాయకులు

చందానగర్, మార్చి8(ఆంధ్రజ్యోతి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అంజిరెడ్డిని శనివారం రంగారెడ్డి జిల్లా బీజేపీ స్పోక్ పర్సన్ అజిత్ సేనాపతి ఆధ్వర్యంలో పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటరమణయ్య, పవన్, రాంచందర్, అమరేందర్, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్టు

● మరొకరు కూడా

● వారి నుంచి 13 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

హైదర్‌నగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): గుట్టుగా డ్రగ్స్ తెచ్చి నగరంలో రహస్యంగా విక్రయిస్తున్న నైజీరియన్‌తో పాటు.. మరొకరిని హెచ్‌న్యూ, కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. నైజీరియాకు చెందిన ఆజాహ్ జాషువా ఒక్కిచుకు అలియాస్ అజా జాషువా బిజినెస్ వీసాపై 2019లో ముంబైకి చేరుకున్నాడు. మొదట దుస్తుల వ్యాపారం చేసేవాడు. ఈజీ మనీ కోసం డ్రగ్స్ విక్రయాలు ప్రారంభించాడు. ఇతనికి ముంబైలో యాక్టింగ్ స్కూల్‌లో చేరిన సమయంలో నగరానికి చెందిన గంగిరెడ్డిగారి రోహిత్ పరిచయమయ్యాడు. అతని నుంచి రోహిత్ డ్రగ్స్ కొనుగోలు చేసేవాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ విక్రయిస్తున్న క్రమంలో జాషువాను ముంబై వకోలా పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు తరలించారు. డిసెంబర్ 2023లో బయటకు వచ్చిన తిరిగి దందా ప్రారంభించాడు. మళ్లీ రోహిత్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఇవ్వాలని కోరగా ఈనెల 6న ముంబై నుంచి నగరానికి వచ్చిన జాషువా, విశాల్‌మార్ట్ వద్ద రోహిత్‌కు డ్రగ్స్ ఇస్తుండగా హెచ్‌న్యూ, కేపీహెచ్‌బీ పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 13 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఫోన్లు, రూ. 80 వేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.



హైదర్‌నగర్ కిందికుంట పార్క్‌లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు శ్రీనివాసరావు, శ్రీకాంత్



జనసేనపార్టీ కార్యాలయంలో సన్మానం పొందిన మహిళలతో పార్టీ నాయకులు



సన్మాన గ్రహీతలతో మిర్యాల రాఘవరావు ట్రస్ట్ సభ్యులు

వనితా.. వందనం

● ఉత్సాహంగా పాల్గొన్న యువతులు

● మహిళలను సన్మానించిన నేతలు



కొండాపూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వేడుకల్లో వైద్యులు, నర్సులు, సిబ్బంది



వివేకానందనగర్ మాధవరంనగర్ కార్పొరేటర్ రోజాదేవి

చందానగర్, భెల్‌కాలనీ, మియాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతటా ఘనంగా నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థలు వేడుకలను నిర్వహించారు. మిర్యాల రామనరావు ట్రస్ట్ డైరెక్టర్లు ప్రీతం, యామిని దివ్య ఆధ్వర్యంలో చందానగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్, నాగలక్ష్మి, వరలక్ష్మితో పాటు పలువురు మహిళను సన్మానించారు. కొండాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ పరిశ్రమలో మహిళ ఉద్యోగస్తుల వాక్‌థాన్.. నర్సులు, పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ, జనరల్ ఆసుపత్రి, పరిపాలన భవనంలో జరిగిన వేడుకల్లో పీఈ అండ్ ఏసీడీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, పలు విభాగాల జీఎంలు, ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. నేటి మహిళలు విజయాలకు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని, విజయాలను సాధిస్తున్నారని భెల్‌కాలనీలోని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలుకాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని వేడుకను జరుపుకున్నారు.



భెల్‌కాలనీలో వాక్‌థాన్ నిర్వహిస్తున్న బీహెచ్‌ఈఎల్ మహిళా ఉద్యోగులు



బొటానికల్ గార్డెన్ ప్రధాన గేటు వద్ద మహిళా సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేస్తున్న వాకర్స్



దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళ సమితి ఆధ్వర్యంలో వేడుకలు



జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న బద్దం కొండల్‌రెడ్డి



వేడుకలు జరుపుకుంటున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి



బీఎంఎస్ ఆధ్వర్యంలో నర్సుల సన్మానం



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న మనం గ్రూప్ సభ్యులు



వివేకానందనగర్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్‌గౌడ్, ఎంబీసీ చైర్మన్ జెరిపెటి జైపాల్, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ట్రిపుల్ ఐటీలో ఆకట్టుకున్న ఆర్ అండ్ డి షోకేస్



గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో పరిశోధన ప్రాజెక్టుల ప్రదర్శన

రాయదుర్గం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పరిశోధన ఫలాలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జె. నారాయణన్ అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సస్టైనబుల్ ఫ్యూచర్స్ కోసం టెక్నాలజీ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న రెండు రోజుల ఆర్ అండ్ డి షోకేస్ పరిశోధన ప్రాజెక్టుల ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీలోని డీన్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ మార్షల్ హెబెర్ట్ ద్వారా ఏఐ సిస్టమ్స్ భవిష్యత్తు తరం వైపు సవాళ్లపై కీలక ప్రసంగంతో అధికారింగా షోకేస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ, షోకేస్‌కు వచ్చిన స్పందన ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ నుంచి కార్తీక్ వైద్యనాథన్ ఆధ్వర్యంలో నెట్ జీరో సాఫ్ట్‌వేర్, రీ థింకింగ్ టెక్స్ రోల్ ఇన్ క్లైమేట్ యాక్షన్ అనే అంశంపై ప్యానల్ చర్చా కార్యక్రమం నిర్వహించారు. గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ బాలని, గ్రీన్ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ రఘునాథన్, ప్రొఫెసర్ క్లాడ్ సప్లైచైన్, సస్టైనబిలిటీ సీనియర్ ప్రోగ్రామర్ గ్రీన్ సాఫ్ట్‌వేర్ ప్రాముఖ్యతను, ఆవశ్యకతను గురించి చర్చించారు. పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే ఏకైక లక్ష్యంగా గ్రీన్ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుందని, పర్యావరణ బాధ్యత, స్థిరమైన పద్ధతిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దీనికి ప్రాధాన్యత పెరగాలని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నట్లుగా 175 బిలియన్లకు పైగా పారామీటర్లతో చాట్ జీపీటీ గణనీయమైన ప్రభావం చూపుతుందని పర్యావరణానికి హాని చేస్తుందన్నారు. ప్యానల్ చర్చలతో పాటు ఆర్అండ్ షోకేస్‌లో ప్రజలు పలు సందర్భాల్లో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఆర్అండ్ షోకేస్‌లోని పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అటానమస్ వీల్‌చైర్, వైకల్యం ఉన్న వ్యక్తులకు ఈ వీల్‌చైర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. షోకేస్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్‌లను చూసేందుకు ఇతర కళాశాలల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు రావడంతో సందడిగా మారింది. 28పరిశోధన కేంద్రాల నుంచి 300 పోస్టర్లు, డెమోలు, నమూనాలను ప్రదర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్ గౌడ్

నీరాకేఫ్‌ను గౌడ కార్పొరేషన్‌కు అప్పగించాలి

గౌడ సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి

ఖైరతాబాద్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ టూరిజం శాఖ ఎండీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆయన్ను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని గౌడ సంఘాలు డిమాండ్ చేశాయి. నీరా కేఫ్‌లోని గౌడ ప్రతిమలు తొలగించి ఆస్తులను ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌడ సంఘాల ప్రతినిధులు శనివారం లేక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. గౌడల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే నీరా కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు దక్కకుండా టూరిజం శాఖ ఎండీ కుట్ర చేశారన్నారు. శంకర్‌రెడ్డికి ఇచ్చిన కాంట్రాక్టును గౌడ సంఘాల ఆందోళనలతో రద్దు చేసినప్పటికీ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నీరా కేఫ్‌లో ఇప్పటి వరకు జరిగిన లావాదేవీల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తిగా భావించే నీరా కేఫ్ ఆస్తులను ధ్వంసం చేసిన శంకర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, కేఫ్‌ను గీత కార్పొరేషన్‌కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే లక్షలాది మందితో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బండి సాయన్న గౌడ్, గౌడ బిజినెస్ నెట్‌వర్క్ నేత చీకటి ప్రభాకర్ గౌడ్, గౌడ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు చెక్కిళ్ల మధుసూదన్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, మార్చి8(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం అధికారులు ఆలయ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ ప్రాంత వాసులు, దేవాలయం కమిటీ సభ్యులు ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ చైర్మన్ ఊట్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింహయాదవ్, ప్రధాన కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ, ఆలయాన్ని మూడు నెలల క్రితం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ స్వాధీనం చేసుకున్నపటినుంచి ఆలయంలో సిబ్బంది ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విషయాన్ని తాము ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమేష్, మణిరత్నం, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, అనిల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల స్పెషల్ డ్రైవ్.. అదుపులో 308 మంది

హైదరాబాద్ సిటీ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం రాత్రి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిర్మానుష్య ప్రాంతాలు, పబ్‌లు, ఫాంహౌసులు, హుక్కా సెంటర్ల వంటి 186 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి సేవిస్తున్న 8 మందిని, బహిరంగంగా మద్యం తాగుతున్న 300 మందిని, ఏడుగురు వ్యభిచారిణులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేశారు.







మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్, ఫిష్ విక్రయ స్టాల్, వస్త్ర కుట్టు శిక్షణ స్టాల్

ఇందిరా మహిళా శక్తి సభలో ఆకట్టుకున్న స్టాల్స్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

హైదరాబాద్ సిటీ/ మారేడ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు ప్రదర్శించారు.



సభకు తరలివచ్చిన మహిళలు

ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టీసీకి చెందిన 20 ఇందిరా మహిళా శక్తి బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. సాయంత్రం 4 తర్వాత మహిళలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

64 లక్షల మందికి ఉపాధి

రాష్ట్రంలో సెర్ప్-మెప్మాతో మహిళా సంఘాల ద్వారా 64 లక్షల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు గ్రూపులుగా ఏర్పడి తయారు చేస్తున్న అన్ని రకాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎంపీ కృష్ణ, సెర్ప్ డైరెక్టర్

32 జిల్లాల్లో 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు

తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించింది. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 32 జిల్లాల్లో మహిళా సంఘాలకు 2 మెగావాట్ల చొప్పున 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

- వావిల్లా అనిలా, టీజీఎస్ రెడ్కో, ఎండీ

శ్రీమహాలక్ష్మీ హోమానికి నృసింహ క్షేత్రం ముస్తాబు

వారంరోజుల పాటు ద్వాదశ వార్షిక హోమాలు



ఆలయంలో నృసింహ స్వామి మూలమూర్తులు

ఖైల్‌కాలనీ, మార్చి8 (ఆంధ్రజ్యోతి): కలియుగ ప్రత్యక్ష దైవంగా నిత్యపూజలందుకుంటున్న అభిషేక లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం శ్రీమహాలక్ష్మి హోమానికి ముస్తాబయింది. లోకకల్యాణం, బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ అభివృద్ధి కోసం టౌన్‌షిప్‌లో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో వారంరోజుల పాటు నిర్వహించే మహాలక్ష్మీ హోమం, వేడుకలు సోమవారం పంచాహ్నిక దీక్షతో ద్వాదశ వార్షిక యాగం నిర్వహించనున్నట్లు హోమ నిర్వాహకులు భార్గవ్ తెలిపారు. సోమవారం శ్రీ విష్ణు సహస్రనామపారాయణం, శ్రీ విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యావచనం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి సహస్రనామార్చనలు జరుగుతాయన్నారు. మంగళవారం స్వామివారి మూల విగ్రహానికి 108 సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం, మహాలక్ష్మి కుంభస్థాపన, ధ్వజారోహణ, శ్రీవైనతేయ హోమం, సాయంత్రం శ్రీ మహాలక్ష్మీహోమం, వాహనసేవ జరుగుతాయని తెలిపారు. బుధవారం సహస్ర కమలాలతో అర్చన, శ్రీ మంత్రజపం, సాయంత్రం శ్రీ మహాలక్ష్మీ మూల మంత్ర హోమం, సాయంత్రం శ్రీ విజయలక్ష్మీ హోమం వాహనసేవ జరుగుతాయన్నారు. గురువారం శ్రీ చక్రార్చన, శ్రీ ధనలక్ష్మీ హోమం, శుక్రవారం స్వామివారికి శనివారం దేవాలయంలో మూలవిగ్రహాలను 12న నదీజలాలతో విశేష ఫల పంచామృతాభిషేకం, చక్రస్నానం, జరుగుతాయని తెలిపారు.

వాహనదారుడికి రూ. 1335 జరిమానా

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : హెల్మెట్ లేదు.. పైగా బైక్‌పై నలుగురు ప్రయాణం ఎంత ప్రమాదభరితమో అందరికీ తెలిసిన విషయమే. ఇలా ప్రయాణం చేయడం సరికాదంటూ.. ప్రమాదకర ప్రయాణం... పొంచి ఉన్న ప్రమాదం అన్న శీర్షికన ఈనెల 6న ఆంధ్రజ్యోతి ప్రచురించింది. దీనికి స్పందించి.. వాహనదారుడికి ఆన్‌లైన్‌లో రూ.1335 ల జరిమానా వేసినట్లు జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దృశ్యం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పైప్‌లైన్ రోడ్డులో కనిపించింది.


ద్విచక్ర వాహనంపై నలుగురు వెళ్తున్న దృశ్యం (ఫైల్)


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అంబీర్ చెరువు శుభ్రతకు కేరాఫ్ కావాలి

● మురుగు చేరకుండా చర్యలు చేపట్టండి

● అధికారులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్ బషీరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో చెరువులను అభివృద్ధి పరిచామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. అంబీర్ చెరువు పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ తన క్యాంపు కార్యాలయంలో నిజాంపేట కార్పొరేషన్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. అంబీర్ చెరువులో మురుగు కలవకుండా మళ్లింపు చర్యలు చేపట్టాలన్నారు. సమీప కాలనీల ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని పంచేలా చెరువును అభివృద్ధి చేయాలని నీటిపారుదల, మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్పొరేషన్‌లోని 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు, మురుగునీటి పనులపై కాలనీవాసులు వివరించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, డీఈలు నరేంద్ర, దానయ్య, ఏఈ లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదుదారుడితో మాట్లాడుతున్న డీసీ నర్సింహ

పరిష్కార వేదికలో మూడు ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆస్తి పన్నుల పరిష్కార వేదికలో మూడు ఫిర్యాదులు వచ్చాయని డీసీ నర్సింహ తెలిపారు. వీటిని పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో ప్రతీఒక్కరు పన్నులను చెల్లించాలని సూచించారు.


కొలన్ శ్రీనివాస్‌రెడ్డితో మారుతి ఎలైట్ వాసులు

ఆ స్థలాన్ని ప్రజావసరాలకు ఉపయోగించండి

నిజాంపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీ మారుతి ఎలైట్‌లో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కాలనీవాసులు అన్నారు. శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలు, పురుగులు రోడ్డుపైకి వస్తున్నాయని వివరించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పితాని శ్రీనివాస్‌రావు, కొండయ్య, రవీందర్, సూరిబాబు, నర్సింహారెడ్డి, మురళి పాల్గొన్నారు.

తెలంగాణలో క్రీడాభివృద్ధికి సహకరించండి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలని క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రాష్ట్ర ప్రభుత్వ క్రీడాశాఖ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్ శివార్లలోని కన్హా ఆశ్రమంలో జరిగిన చింతన్ శిబిర్ రెండో రోజు కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టే క్రీడా కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందించాలని వారు కోరారు. మెదక్‌లోని 'సాయ్' సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, శాట్ వీసీ-ఎండీ సోనీ బాలాదేవి, శాట్ అధికారులు వెంకటేశ్వరరావు, నందకిశోర్ గోకుల్ పాల్గొన్నారు.

● ఈ బారికేడ్లు ప్రమాదకరం



బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు బస్సులను నిలిపేందుకు ఏర్పాటు చేసిన బారికేడ్లు ప్రమాదకరంగా మారాయి. ఓ బారికేడ్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో పక్కకు ఒరిగిపోయింది. సిగ్నల్ పడిన సమయంలో వాహనదారులు ఆ బారికేడ్‌ను తాకుతూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఇది గాజులరామారం సర్కిల్ ఈఎస్ఐ డిస్పెన్సరీ సమీపంలోని దుస్థితి.. అయితే కొత్తవి ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

- కుత్బుల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) :

మహిళల పాత్ర కీలకం

● ఘనంగా మహిళా దినోత్సవం

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : కుటుంబం, సమాజంలో మహిళల పాత్ర కీలకమైందని వక్తలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారని అన్నారు.


షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వరకు నిర్వహిస్తున్న ర్యాలీలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, జి. అనురాధ, పీఓడబ్ల్యూ కార్యదర్శి భారతి..


జ్ఞాపికలతో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ మహిళా సిబ్బంది తదితరులు


ఎస్ఆర్‌నాయక్‌నగర్‌లో మహిళా పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తూ..


గోకరాజు రంగరాజు ఇంజనీర్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నృత్యం చేస్తున్న మహిళలు


నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో మాజీ కార్పొరేటర్ తేజశ్రీనివాస్‌రెడ్డి, మహిళలు


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సిబ్బందిని సన్మానిస్తున్న డీసీ నర్సింహ తదితరులు


కొంపల్లి మున్సిపల్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో...


కుత్బుల్లాపూర్ బీజేపీ కార్యాలయంలో మహిళలతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న జీడిమెట్ల కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి


పేట్ బషీరాబాద్ పీఎస్‌లో సిబ్బందితో సీఐ విజయవర్ధన్, ఎస్సైలు ధర్మేష్, మహేశ్వర్‌రెడ్డి, లావణ్య, సిబ్బంది


జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్‌లో సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ శ్రీనివాస్, ఎస్సైలు మోతిలాల్, సందీప్


మారుతీ హిల్స్ కాలనీలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి


బాచుపల్లి పీఎస్‌లో మహిళా అధికారులు, సిబ్బందిని సన్మానిస్తూ..


జగద్గిరిగుట్ట హెచ్ఎంటీ యార్డ్‌లో మహిళలతో కేక్ కట్ చేయిస్తున్న సాయికుమార్



ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ..

పేదోడి ఫ్రిజ్‌కు గిరాకీ

పేదవాడి ఫ్రిజ్‌కు గిరాకీ పెరిగింది. ఎండలు మండుతుండటంతో సామాన్యులు, ప్రజలు వీటిని కొనేందుకు ఆసక్తిని చూపుతున్నారు. కుండలు, కూజాలు మనకు కావాల్సిన సైజుల్లో అందుబాటులో ఉన్నాయి. ధర రూ.150 నుంచి రూ.500 వరకు ఉంది. హెచ్ఎంటీ రోడ్డు, గండిమైసమ్మ, జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్‌స్టాప్, సూరారం, కొంపల్లి, గాజులరామారం తదితర ప్రాంతాల్లో రోడ్లపక్కన ఏర్పాటు చేసిన దుకాణాల్లో ఇవి లభిస్తున్నాయి.

● అందుబాటు సైజుల్లో కుండలు, కూజాలు

● ఎండలు పెరుగుతుండటంతో కొనేందుకు జనం ఆసక్తి



షాపూర్‌నగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): కుండ నీటిలో ఖనిజాలు, విటమిన్లు పరిమాణం ఎక్కువగా ఉంటుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నీరు దానింతట అదే ఫిల్టర్ అవుతుంది. కాబట్టి గ్యాస్, అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతుంటే కుండ నీరు తాగితే సత్ఫలితం ఉంటుంది. నగరాలు, పట్టణాల్లో నివసించేవారు ఫ్రిజ్ వాటర్ తాగడానికి అలవాటు పడి ఉంటారు. కుండ నీరు అయితే చల్లగా ఉండటమే కాకుండా ఎంతో ఆరోగ్యకరమని వైద్యనిపుణులు చెబుతున్నారు. మట్టి సీసా లేదంటే మట్టిపాత్రలో ఉంచిన నీటిని తాగితే మంచిదని ఆయుర్వేద వైద్యులు సైతం పేర్కొంటున్నారు.


మట్టికుండలు తయారు చేస్తున్న మల్లయ్య

ఉపయోగాలు

● మట్టికుండలో నీరు తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. శరీరంలోని సహజమైన మార్గంలో జీవక్రియ జరగడమే కాక ఫ్రిజ్, ప్లాస్టిక్, స్టీల్, గాజు సీసాలతో పోలిస్తే మట్టి సీసాలోని నీరు ఎంతో శ్రేష్ఠం


సూరారం వెళ్లే ప్రధాన రహదారిలో మట్టికుండల దుకాణం

● నీటి ఉష్ణోగ్రత స్థాయి శరీరానికి సరిపోవడంతో పాటు సరిగ్గా హైడ్రేట్ చేస్తుంది. కుండలో నీరు జలుబు, ఫ్లూ ఉన్న సమయంలో తాగినా గొంతుకు ఎలాంటి హాని జరగదు.

● కుండ నీరు దానంతట అదే ఫిల్టర్ అవుతుంది. గ్యాస్, అజీర్ణం, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతుంటే ఇందులోని నీరు తాగాలి. ఇది ఆల్కలీన్ స్వభావం కలిగి ఉంటుంది. ఇది నీటి సమతుల్యతను సరిగ్గా నిర్వహిస్తుంది.

● సహజ శీతలీకరణ లక్షణాలు కలిగి ఉండటం వల్ల మట్టికుండ నీరు చల్లబడుతుంది. ఉపరితలంపై చిన్న రంధ్రాలు ఉంటాయి. తద్వారా కుండలోపల ఉన్న నీరు త్వరగా వేడిని కోల్పోయేలా చేస్తుంది.

● వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. మండే వేసవిలో వడదెబ్బ సహజం కనుక మట్టికుండలో నీరుతాగడం శ్రేష్ఠం.

● గొంతును సున్నితంగా మారుస్తుంది. రిఫ్రిజిరేటర్ నుంచి చల్లటి నీరు తాగడం వల్ల గొంతులో దురద, నొప్పి వస్తుంది. మట్టికుండ నీరు ఆదర్శవంతమైన ఉష్ణోగ్రతను కలిగి ఉంటుంది.

● నీటికి సహజశుద్ధి చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. పోరస్ మైక్రో టెక్చర్ నీటిలోని కలుషితాలను అడ్డుకుంటుంది. తాగడానికి సాపేక్షంగా సురక్షితంగా ఉంటుంది.






మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాల్స్

ఆకట్టుకున్న 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్స్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శన

హైదరాబాద్ సిటీ/ మారేడ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులు ప్రదర్శించారు.

ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం

పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టీసీకి చెందిన 20 ఇందిరా మహిళా శక్తి బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. సాయంత్రం 4 తర్వాత మహిళలు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.


ప్రదర్శనకు తరలి వస్తున్న మహిళలు

ఉత్పత్తులకు మంచి ఆదరణ

రాష్ట్రంలో సెర్ప్-మెప్మాతో మహిళా సంఘాల ద్వారా 64 లక్షల మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు గ్రూపులుగా ఏర్పడి తయారు చేస్తున్న అన్ని రకాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది.

- ఎంపీ కృష్ణ, సెర్ప్ డైరెక్టర్

64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు...

తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించింది. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 32 జిల్లాల్లో మహిళా సంఘాలకు 2 మెగావాట్ల చొప్పున 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను సీఎం రేవంత్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

- వావిల్లా అనిలా, టీజీఎస్ రెడ్కో, ఎండీ

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

జీడిమెట్ల, మార్చి8(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందాడు. ఈ మృతి పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ సంఘటన జగద్గిరిగుట్టలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొడామిస్త్రీనగర్ ప్రాంతంలోని సుభాష్ చంద్ర బోస్‌నగర్‌కు చెందిన ఎస్.వెంకటేష్(43) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, కుమారుడు ఉన్నారు. శనివారం మధ్యాహ్నం 12గంటల సమయంలో జగద్గిరిగుట్ట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో గల వాటర్ ట్యాంక్ కింద విగతజీవిగా కనిపించాడు. స్థానికులు గమనించి జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. వెంకటేష్‌కు మద్యం తాగే అలవాటు ఉంది. దానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఎవరైనా కిందికి తోసి హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


వెంకటేష్ మృతదేహం



నమూనా వివరాలు తెలుసుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులు ప్రశ్నించడం అలవర్చుకోవాలి

● జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ఆదిశగా అధ్యాపకులు చైతన్యపర్చాలని మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చింతల్ కేఎంజీ కాలనీలోని త్రివేణి స్కూల్‌లో ఆస్క్ మీ మై ప్రాజెక్ట్ పేరుతో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై 300 ప్రదర్శనలను పరిశీలించారు. ఆపై విద్యార్థులను అభినందించారు. చిన్నప్పటి నుంచే ప్రశ్నించే తత్వాన్ని నేర్పడం వల్ల తెలియని వాటిని త్వరగా తెలుసుకునే ఆస్కారం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఈ బాలశాస్త్రవేత్తలు మన దేశ కీర్తిని పెంపొందించేలా తయారు చేయాలన్నారు. విద్యార్థులు ఉన్నతులుగా ఎదగడంలో అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని, సుబ్బారావు, వెంకట్రావు, కీర్తన పాల్గొన్నారు.



వేడుకల్లో సుమతి, హెచ్ఏఎల్ అధికారులు, యూనియన్ నాయకులు

అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారు

● తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి

బాలానగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): నేటి మహిళలు అన్నిరంగాలలో దూసుకు పోతున్నారని తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి అన్నారు. బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఏఎల్ వెల్ఫేర్ ఫండ్ మేనేజ్‌మెంట్ కమిటీ, హిందుస్థాన్ ఏరోనాటికల్స్ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మల్లవరపు బాలలతతో కలిసి ఆమె విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే రోజుల్లో మహిళలు మరింత ఉన్నతస్థితికి చేరుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తొలుత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ జీఎంలు రామ్మోహన్‌రావు, ప్రభుల్ మాజుందర్ చీఫ్ ప్రాజెక్ట్ మురళీకృష్ణ, చీఫ్ ఆఫ్ డిజైన్స్ శ్రీనగేష్, డీజీఎం హెచ్ ఆర్ సూర్యకుమార్ రౌత్, గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌బాబు, గౌరవ అధ్యక్షుడు విజయ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్లు గణేష్, కర్నాగరాజు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.